B.N.Rathi Securities Ltd.
CIN : L65993TG1985PLC005838
Corporate Member : NSE / BSE / MCX
Depository Participant of Central Depository Service (I) Ltd.

REGISTERED OFFICE : # 6-3-652, IV Floor, "Kautilya"
Amrutha Estates, Somajiguda, Hyderabad - 500 082
Tel. : 040 - 40527777, 40727777, Fax : 040-40526283
bnrsl@bnrsecurities.com www.bnrsecurities.com

Date: 28.06.2022

To
BSE Limited
P.J. Towers Dalal Street,
Mumbai – 400001

Dear Sirs,

Sub: Submission of copy of Public Notice for completion of Dispatch of 36th AGM notice and Annual Report for the financial year 2021-22

Ref: Our Company Code: 523019

***

With reference to the above subject, this is to inform that the Company has completed dispatch of Annual Report containing, interalia, Notice of the AGM to be held on 22nd, July, 2022 and audited financial statements for the FY 2021-22 to its shareholders by mail on 24.06.2022. A Public notice in this regard including book closure notice, as required under the Companies Act and Listing Regulations 2015 has been published in the Newspapers on 26.06.2022 in Nava Telangana Hyderabad Edition and on 28.06.2022 in Business Standard. This is also available on the Company's website www.bnrsecurities.com

This is for the information and records of the Exchange, please.

Yours truly,
For B.N. Rathi Securities Limited

B.N. Rathi Securities Ltd. BNR Hyderabad

G Sabitha Reddy
Company Secretary

Encl: As above

27.06.2022
Hyderabad

UCO Bank

Reliance Asset Reconstruction Company Limited

eLIANCE
set Reconstruction

Registered Office: 11th Floor, North Side, R-Tech Park, Western Express Highway, Goregaon (East), Mumbai 400 063.

POSSESSION NOTICE
APPENDIX-IV
*(For immovable property)*Rule 8 (1)

reas,The undersigned being the Authorised Officer of **Reliance Asset Reconstruction** **ipany Limited** under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement ecurity Interest Act, 2002 (54 of 2002) and in exercise of powers conferred under Section 13(12) with Rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 issued demand notice dated 4.2022 calling upon the borrower and its guarantors namely:**1.Mr. Appa Rao Sunkara** D.No.65-5, Kottha Nakkavani palem, Malkapuram,Visakhapatnam 530011.**2.Mrs. Adi Laxmi Sunkara** o.65-4-125, Kottha Nakkavanipalem, Malkapuram,Visakhapatnam 530011 to repay the amount itioned in the notice aggregating to **Rs.9,86,179.76 (Rupees Nine Lakhs Eighty Six Thousand Hundred Seventy Nine and Paisa Seventy Six Only) outstanding as on 31.03.2022** plus rued interest/ unrealized interest at the contractual rate(s) together with incidental expenses, ts, charges, etc. till the date of payment within 60 days from the date of the notice.

borrower having failed to repay the amount, notice is hereby given to the borrower and the public jeneral that the undersigned being the Authorized Officer of **Reliance Asset Reconstruction** **mpany Limited** at 11th Floor, North Side, R-Tech Park, Western Express Highway, Goregaon ast), Mumbai- 400063has taken possession of the property described herein below in exercise of powers conferred on him under sub-section (4) of section 13 of the said Act read with Rule 8 of the curity Interest (Enforcement) Rules, 2002 on this the **24th day of June, 2022.**

e Borrower & Guarantor in particular and the public in general is hereby cautioned not to deal with property and any dealings with the property will be subject to the charge of the **Reliance Asset** **construction Company Limited** 11th Floor, North Side, R-Tech Park, Western Express Highway, oregaon (East), Mumbai - 400063 for an amount of **Rs.10,15,685/- (Rupees Ten Lakhs Fifteen** **housand Six Hundred Eighty Five Only)** as on **31.05.2022** plus accrued interest/ unrealized terest at the contractual rate(s) together with incidental expenses, costs, charges, etc. till the date final payment is made to the Reliance **Asset Reconstruction Company Limited.**

he borrower's attention is invited to provisions of sub-Section 8 of Section 13 of the Act, in respect of me available, to redeem the secured assets.

Description of the Immovable Property

ll that land admeasuring 133.50 Sq.Yards or 111.623 Sq. Mts bearing Door No. 65-4-125 in T.S. lo.57, Plot No.4, Ward No. 45, New Assessment No.74271 situated at Mulagada Village, Kottha lakkavanipalem, Malkapuram, Visakhapatnam, Andhra Pradesh along with G+1 Building onstructed thereon belonging to Mr.Appa Rao Sunkara registered vide Doc.No.1935/1995 dated 3.11.1995 at the office of SRO, Gajuwaka and bounded by East - Plot No.5 ,South - Plot No.3,West 10ft Road,North - GNT Road.

Date: 24.06.2022
Place: Visakhapatnam

Sd/-
Authorized Officer

PARRY AGRO

PARRY AGRO INDUSTRIES LIMITED

murugappa

CIN: U01132TN2011PLC079800
Regd. Office: Parry House, 43, Moore Street, Chennai - 600 001
E-mail ID: secretarial@pai.murugappa.com; web: www.parryagro.com
Tel No: +91-44-25306789 Fax: +91-44-25358114

12TH ANNUAL GENERAL MEETING TO BE HELD OVER VIDEO CONFERENCING

1. Shareholders may note that the 12th Annual General Meeting (AGM) of PARRY AGRO INDUSTRIES LIMITED will be held on Friday, the 22nd of July, 2022 at 12 Noon I.S.T by way of Video Conferencing ("VC"), in compliance with all the applicable provisions of the Companies Act, 2013 and the Rules made thereunder read with framework issued by the Ministry of Corporate Affairs vide its General circular No. 14/2020, 17/2020, 20/2020, Circular no. 02/2021 and Circular No. 02/2022 and other applicable circulars issued by the Ministry of Corporate Affairs (MCA) and Government of India, to transact the businesses set forth in the notice of the meeting.

2. In compliance with the above mentioned circulars, the Annual General Meeting of the company will be held by way of Video Conferencing ("VC"). Hence, the members can attend only by way of VC facility. The detailed procedure for participating in the meeting is stated in the notice for AGM.

3. In compliance with the circulars mentioned above, the members are hereby informed that the company will be sending electronic copies of the Notice of AGM and the annual report for the financial year 2021-2022 to all the shareholders whose email addresses are registered with the company / Depository Participant(s). The Notice of AGM and the annual report is also available on the website of the company at **https://parryagro.com/**.

4. Members who have not registered or who wish to update their e-mail ID, postal address, telephone/mobile numbers, Permanent Account Numbers, bank account details are requested to register/intimate the same with their Depository Participant, if the shares are held by them in electronic form and in case of members holding shares in physical form, all intimations are to be sent to M/s. KFin Technologies Limited (Formerly known as KFin Technologies Private Limited) at **einward.ris@kfintech.com.**

5. The Company is providing remote e-voting facility to all its members to cast their votes on all resolutions set out in the notice of the AGM. Additionally, the company is providing the facility of voting through e-voting system during the AGM. Detailed procedure for remote e-voting / e-voting at the AGM is provided in the Notice of the AGM. The manner of voting remotely for shareholders holding shares in dematerialized mode, physical mode and for shareholders who have not registered their email address will be provided in the notice of the AGM. The instructions for joining the AGM will be provided in the notice of the AGM.

6. The 12th AGM Notice will be sent to the shareholders in compliance with the applicable laws on their registered email addresses in due course.

On behalf of the Board of Directors
For PARRY AGRO INDUSTRIES LIMITED
M M Venkatachalam
Chairman

Chennai
June 27, 2022

B.N.RATHI

B.N. RATHI SECURITIES LIMITED

Corporate Member: NSE, BSE & MCX
Corporate Office: # 6-3-652, IV Floor, "Kautilya", Amrutha Estates, Somajiguda, Hyderabad -82, Tel: 040 - 40527777, 40727777, Fax: 040 - 40526283.
e-mail: bnrsl@bnrsecurities.com www.bnrsecurities.com CIN: L65993TG1985PLC005838

NOTICE OF 36TH ANNUAL GENERAL MEETING, BOOK CLOSURE AND REMOTE E-VOTING INFORMATION

Notice calling the 36th Annual General Meeting(AGM) of the Company (B.N. Rathi Securities Limited). Scheduled to be held on Friday, the 22nd day of July, 2022 at 10.00 a.m. (IST) to transact the business as set out in the Notice of the AGM in compliance with the applicable circulars issued by the Ministry of Corporate Affairs and the Securities Exchange Board of India through Video Conferencing (VC) and Other Audio-Visual Means (OAVM) and the standalone and consolidated audited financial statements for the Financial Year 2021-22, along with the Board's report, Auditor's report and other documents required to be attached thereto have been sent on 24-06-2022, electronically to the members of the Company. The Notice of the AGM and the aforesaid documents are available on company's website at www.bnrsecurities.com and on the websites of the Stock Exchange where the shares of the Company have been listed viz., BSE Limited - www.bseindia.com

The documents referred to in the Notice of the AGM are available electronically for the inspection of members from the date of circulation of the notice of the AGM.

Remote e-voting and e-voting during the AGM

The Company is providing to its members, facility to exercise their right to vote on resolutions proposed to be passed at the AGM by electronics means **(e-voting).** Members may cast their votes remotely on the dates mentioned herein below **(remote e-voting).** The Company has engaged the services of KFintech as the agency to provide e-voting facility.

Information and instructions comprising manner of voting, including voting remotely by members holding shares in dematerialised mode, physical mode and for members who have not registered their email address has been provided in the notice of the AGM.

The remote e-voting facility will be available during the following voting period:

Commencement of remote e-voting	From 9.00 a.m.(IST) on Tuesday, July 19, 2022
End of remote e-voting	Up to 5.00 p.m.(IST) on Thursday, July 21, 2022

The remote e-voting will not be allowed beyond the aforesaid date and time and the remote e-voting module shall be forthwith disabled by KFintech upon expiry of the aforesaid period.

Members attending the AGM who have not cast vote (s) by remote e-voting will be able to vote electronically **('InstaPoll')** at the AGM.

A person, whose name is recorded in the Register of Members as on Cut-Off date i.e., Friday, the 15th day of July, 2022 only shall be entitled to avail the facility of remote e-voting or for voting through Insta Poll.

The Register of members and Share transfer books of the Company will be closed from 16th July, 2022 to 22nd July, 2022 (both days Inclusive).

Manner of registering / updating email address:

Members holding shares in physical mode, who have not registered / updated their e-mails with the Company, are requested to register / update the same by clicking https://karisma.kfintech.com/emailreg or by writing to the company with the details of the folio number, e-mail address and attaching a self-attested copy of PAN card at investorgrievances@bnrsecurities.com or to KFintech at einward.ris@kfintech.com

ii. Members holding shares in dematerialised mode, who have not registered / updated their e-mail address are requested to register / update their e-mail address with the Depository Participant (s) where they maintain their demat account.

In case of any query pertaining to e-voting, Members may refer to the 'Help' and 'FAQs' section / e-voting user manual available through a dropdown menu in the 'Downloads' section of KFintech's website for e-voting : https://evoting.kfintech.com

Members are requested to take note that they may refer the Frequently Asked Questions (FAQs) for Members and e-voting User Manual available at the 'download' section of https://evoting.kfintech.com or call KFIN Technologies Ltd. on 1800 309 4001 (toll free)

Members will be able to attend the e-AGM through VC/OAVM facility provided by KFin at https://emeetings. kfintech.com by clicking on the tab 'video conference' and using their remote e-voting login credentials as provided by Kfintech. The link for e-AGM will be available in Member's login where the EVENT and the name of the Company can be selected. Member's who do not have User ID and Password for e-voting or have forgotten the User ID and Password may retrieve the same by following the instructions mentioned in the notice to AGM.

The Board of Directors of the Company has appointed M/s. S.S. Reddy & Associates, Practicing Company Secretaries as Scrutinizers to scrutinize the e-voting process and voting at the AGM in a fair and transparent manner. The result declared along with the Scrutinizer's report shall be communication to the stock exchanges and will also be displayed on the Company website www.bnrsecurities.com within 48 hours from the conclusion of AGM.

For and on behalf of the Board of Directors of

Sd/-
M/s **B.N. Rathi Securities Limited**
Hari Narayan Rathi
Managing Director

Place: Hyderabad
Date: 24-06-2022

సత్యనారాయణ మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు

సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

- రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ అంత్యక్రియలు పూర్తి

నవతెలంగాణ-కోదాడరూరల్

నాగార్జునసాగర్ నీటిపారుదల శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ శీలబోయిన సత్యనారాయణ మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సత్యనారాయణ(86) సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని తన స్వగృహంలో శుక్రవారం ఉదయం మృతిచెందారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయానికి శ్రీనివాసరావు, జూలకంటి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంలోనూ, కుడి, ఎడమ కాలువల డిజైన్ చేయడంలోనూ సత్యనారాయణ పాత్ర మరువలేనిన్నారు. నాగార్జునసాగర్- హాలియా రోడ్డు నిర్మాణంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఉమ్మడి ఏపీలో చీఫ్ ఇంజినీరుగా పని చేస్తున్న సమయంలో ఈ ప్రాంత నీటిపారుదల శాఖలకు ముఖ్య సలహాదారులుగా ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన డ్యాం డిజైనింగ్‌లో ముఖ్యమైన ముగ్గురు ఇంజినీర్లలో సత్యనారాయణ ఒకరని చెప్పారు. మీడియం నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్‌గా రిటైర్డ్ అయ్యారన్నారు. ఆయన రిటైర్డ్ కాకముందు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం 13 ఏండ్లు చీఫ్ మీడియం ఇంజినీర్‌గా పని చేశారని చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధ్యయనం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. రోజుకు 16 గంటలు పనిచేసేవారని కొనియాడారు. సీపీఐ(ఎం)తో, రైతుసంఘం నాయకులతో ఆయనకు అత్యంత సన్నిహితమైన సంబంధాలు ఉన్నాయన్నారు.

అదేవిధంగా గిరిజన ప్రాంతంలోని 32 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కలిగించే జలధార ప్రాజెక్టు నిర్మించారని చెప్పారు. ఆయన స్వయంగా ప్రయివేట్ సంస్థలను కలిసి అనేక గిరిజన గ్రామాలు తాగునీరు లేకుండా ఇబ్బందులు పడుతున్నాయని చెప్పి.. ఆ సంస్థలు ఇచ్చిన గ్రాంట్‌తో తాగునీటి సదుపాయం కల్పించారన్నారు. ఎక్కడో కొండల్లో నుంచి వచ్చే నీటిని గ్రామాల్లోకి 360 రోజులు 24 గంటలు సరఫరా అయ్యేలా ఏర్పాటు చేశారని చెప్పారు. అరకులో శారదా నికేతన్ అనే పాఠశాలలో వెయ్యి మంది పిల్లలను చదివిస్తున్నారన్నారు. అక్కడ హాస్టల్ సౌకర్యం కూడా కల్పించడానికి సత్యనారాయణనే మూలకారణమన్నారు. ఈయన కోదాడ ప్రముఖ కంటి డాక్టర్ అశోక్‌కుమార్ సోదరుడని తెలిపారు. అంత్యక్రియల్లో సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు నర్సింగరావు, రైతుసంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు వై.కేశవరావు, ఏఈ సత్యనారాయణరావు, నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జుట్టుకొండ బసవయ్య, ముత్యాలు, వీరాంజనేయులు, వెంకట్‌రెడ్డి, సైదులు, దాసరి శ్రీను పాల్గొన్నారు. సత్యనారాయణ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ రాజకీయ నాయకులు, నీటిపారుదల శాఖ ఇంజినీర్లు సంతాపం తెలిపారు. కోదాడలోని ప్రముఖ డాక్టర్లు, బంధు మిత్రులు తమ సంతాపం, కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

దళితులను, ఆదివాసీలను విస్మరిస్తున్న బ్యాంకులు

- సీఐడీఐ నేషనల్ కౌన్సిల్ చైర్మన్ రాజశేఖర్ ఎర్రతోట

సమావేశంలో మాట్లాడుతున్న రాజశేకర్ ఎర్రతోట

హైదరాబాద్ : వ్యాపార పరంగా అభివృద్ధి చేయటంలో దళితులను, ఆదివాసీలను బ్యాంకులు విస్మరిస్తున్నాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ దళిత ఇండస్ట్రీ(సీఐడీఐ) నేషనల్ కౌన్సిల్ చైర్మన్ రాజశేఖర్ ఎర్రతోట ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం దోమలగూడలోని సీఐడీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల్లో దళిత, ఆదివాసీలకు కేవలం రూ.28 కోట్లు మాత్రమే వెచ్చించడం దుర్మార్గమన్నారు. అంబానీ, ఆదానీ లాంటి సంపన్న వర్గాలకే బ్యాంకులు సహకరిస్తున్నాయన్నారు. సరళీకరణ తర్వాత ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించడంతో రిజర్వేషన్ల ఔన్నత్యం కోల్పోయిందన్నారు. దళిత, ఆదివాసీ పారిశ్రామికవేత్తల అభివృద్ధికి బ్యాంకుల పాత్ర ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చీఫ్ మెంటర్ రాజ్ కుమార్ నర్రా, తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు శ్రీరాజు నీరుడి, ప్రధాన కార్యదర్శి ఎసరివుల శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థులకు హార్వర్డ్ చదువులు

- సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని కలిసిన హార్వర్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ డొమినిక్ మావో

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ గురుకులాల్లో, హాస్టల్లో చదువు కుంటున్న విద్యార్థుల చెంతకు ప్రముఖ విదేశీ విశ్వవిద్యా లయం హార్వర్డ్ చదువులు రానున్నాయి. బీసీ సంక్షేమ శాఖ, ఉస్మానియా, హార్వర్డ్ యూనివర్సిటీలు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నాయి. ఈ మేరకు హార్వర్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ డొమినిక్ మావో, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లేశం, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని శనివారం కలిసి తమ ప్రతిపాదన తెలిపారు. వచ్చే ఏడాది జనవరి నుంచి బీసీ విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ల ద్వారా తరగతులు నిర్వహిస్తామని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ప్రతిభ ఆధారంగా వంద మంది బీసీ విద్యార్థులను గుర్తించి వారికి పదిరోజులపాటు తరగతులు నిర్వహిస్తామనీ, ఉన్నత చదువుల కోసం హార్వర్డ్ యూనివర్సిటీలో చేరడానికి ఈ తరగతులు ఉపయోగపడతాయని వారు వివరించారు. భవిష్యత్‌లో వందశాతం స్కాలర్ షిప్ సాధించి ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు దోహదపడుతుందనీ, విదేశీ విద్యను అందుకునేందుకు అవసరమైన శిక్షణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హార్వర్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ డొమినిక్ మావోకి తాను రచించిన అమెజాన్ బెస్ట్ సెల్లర్ " సెల్ఫీ ఆఫ్ సక్సెస్" పుస్తకాన్ని బహూకరించారు.

కస్టమ్‌మిల్లింగ్ రైస్‌ను ఎఫ్‌సీఐ సేకరించాలి

మూతబడిన రైస్ మిల్లులను తెరిపించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎఫ్‌సీఐ కార్యాలయం ముందు హమాలీల మహాధర్నా
- సంఘీభావం తెలిపిన సీపీఐ(ఎం)





నవతెలంగాణ-నల్లగొండ

కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను ఎఫ్‌సీఐ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మూతపడిన రైసుమిల్లులను వెంటనే తెరిపించి కార్మికుల ఉపాధిని కాపాడాలన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ హమాలీవర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రామగిరిలోని ఎఫ్‌సీఐ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) సేకరణను జూన్ 7వ తేదీ నుంచి నిలుపుదల చేయడంతో సుమారు 1500 రైస్‌మిల్లులు మూతపడ్డాయన్నారు. ఫలితంగా రెండు లక్షల మంది హమాలీలు, మిల్లు డ్రైవర్, దినసరి కూలీలు, గుమస్తాలు, ట్రాన్స్‌పోర్టు లారీ డ్రైవర్స్, ఎస్‌డబ్ల్యూసీ, సీడబ్ల్యూసీ, ఎఫ్‌సీఐ గోదాం హమాలీలకు పనిలేకుండా పోయిందని చెప్పారు. ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఎఫ్‌సీఐ సీఎంఆర్ బియ్యం సేకరణ నిలిపివేయడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 150 మిల్లులు మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మిల్లుల్లో పనిచేసే హమాలీ కార్మికులకు, మిల్లు డ్రైవర్లు, స్వీపర్లు, గుమస్తాలతో పాటు గోదాముల్లో ఎగుమతి దిగుమతి చేసే హమాలీలకు పనిలేకుండా పోయిందన్నారు.

ప్రస్తుతం వాళ్లకు ఉపాధి లేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులకు ఇక్కడ పనులు లేక సొంత రాష్ట్రాలకు వెళ్తున్నారన్నారు. రైస్ మిల్లుల యజమానులు రెండేండ్ల నుంచి రైతుల దగ్గర ధాన్యం తీసుకున్నప్పటికీ.. ఎఫ్‌సీఐ సంస్థ సీఎంఆర్ బియ్యం సేకరణ నిలిపేయడంతో.. మిల్లుల్లో స్థలం లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ సమస్యలు.. సివిల్ సప్లరు, ఎఫ్‌సీఐ సంస్థల మధ్య సమన్వయ లోపం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోవాల్సి వచ్చిందన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే 150కిపైగా మిల్లులు 20 రోజులుగా మూతపడ్డాయని చెప్పారు. వెంటనే బియ్యం సేకరణ కొనసాగించి, మిల్లులను తెరిపించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

ఈ ధర్నాలో తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) నల్లగొండ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, హమాలీ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, నాయకులు లక్ష్మీనారాయణ, డబ్బికార్ మల్లేష్, అవుతా సైదులు, సాగర్ల యాదయ్య, రామచంద్రం, నకిరేకంటి సుందరయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా కొనాలి

- హమాలీ కార్మికుల ఉపాధి కాపాడాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా కస్టం మిల్లింగ్ రైస్(సీఎంఆర్)ను వెంటనే ఎఫ్‌సీఐ ద్వారా కొనాలనీ, హమాలీ కార్మికుల ఉపాధి కాపాడాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ బియ్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల రాష్ట్రంలో 1500 మిల్లులు మూతపడ్డాయని తెలిపారు. సుమారు 2 లక్షల మంది హమాలీ కార్మికులతో పాటు మిల్లు డ్రైవర్లు, దినసరి కూలీలు, గుమస్తాలు, ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లు ఇతర ఆధారిత కార్మికులకు పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులు పనుల్లేక సొంత రాష్ట్రాలకు తిరిగి వెళ్లారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో రైస్‌మిల్లు వ్యవస్థ సంక్షోభంలోకి కూరుకుపోయిందని పేర్కొన్నారు. మిల్లుల యాజమాన్యులు రెండు సీజన్లలో రైతుల నుంచి ధాన్యం సేకరించినప్పటికీ, వాటిని బియ్యంగా మార్చి అమ్మక పోవడంతో రైస్ మిల్లు యాజమానులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం సరఫరా చేయకుండా మధ్యలో మానేయటం వల్లనే ఈ స్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంపైనా, కేంద్ర ప్రభుత్వంపైనా రాష్ట్రం చెబుతూ దోబూచిలాడటం వల్లనే ఈ స్థితి వచ్చిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కస్టం మిల్లింగ్ రైస్ బియ్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా కొనుగోలు చేయించాలనీ, హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి

ట్రూ టీచర్స్ కోయలేషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని ట్రూ టీచర్స్ కోయలేషన్ (టీటీసీ) రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాపగారి ఆశీర్వాదం, కులేరి ప్రేమ్‌సాగర్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొన్నేండ్లుగా ఉపాధ్యాయ పదోన్నతులు, నియామకాలు లేకపోవటంతో విద్యా వ్యవస్థ కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను ఎందుకు తాత్సారం చేస్తున్నదని ప్రశ్నించారు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను టీఆర్‌టీ ద్వారా నింపాలని డిమాండ్ చేశారు. 'మన ఊరు మన బడి' పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలని కోరారు

ఉద్యోగార్థులుగా కాదు.. ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలి

- ఎఫ్‌సీఆర్‌ఐ డీన్ ప్రియాంక వర్గీస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యువతీయువకులు ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలనీ, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ వైపు ప్రయత్నించాలని ఎఫ్‌సీఆర్‌ఐ డీన్ ప్రియాంక వర్గీస్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎఫ్‌సీఆర్‌ఐ), ములుగు సెంచూరియన్ విశ్వవిద్యాలయం సహకారంతో "ది ఫ్యూచర్ నెక్సస్-అగ్రికల్చర్ అండ్ ఫారెస్ట్రీ 4.0"పై శనివారం ఎఫ్‌సీఆర్‌ఐలో రోడ్‌షో నిర్వహించారు. సమీపంలోని గ్రామాలు, పట్టణాల్లో డొమైన్ కోర్సులపై, హైడ్రోఫోనిక్స్, బయో-ఫర్టిలైజర్, ఆర్గానిక్ ఫార్మింగ్, రిమోట్ సెన్సింగ్ వంటి శిక్షణ, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను పరిచయం చేయడానికి స్కూలు, కాలేజీ విద్యార్థులు ఈ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ బీపీ ఆచార్య కూడా పాల్గొన్నారు. హార్టికల్చర్ కళాశాలకు చెందిన 500 మంది విద్యార్థులు, రాజేంద్ర నగర్, గజ్వేల్, సిద్దిపేట టీఎమ్‌ఆర్‌ఈఐఎస్, ఎఫ్‌సీఆర్‌ఐ విద్యార్థులు రోడ్‌షో విజయవంతం చేశారు.

అగ్నిపథ్ ఆందోళనకారులను బేషరతుగా విడుదల చేయాలి

- ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో అనుమతివ్వాలి : బోయినపల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్/వరంగల్

అగ్నిపథ్ ఆందోళనకారులను బేషరతుగా విడుదల చేయాలనీ, వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని త్రివిధ దళాల సుప్రీం కమాండర్, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనేలా అనుమతివ్వాలని కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఇటీవల పోలీసుల కాల్పుల్లో మరణించిన రాకేష్ కుటుంబ సభ్యులను శనివారం వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం డబీర్‌పేటలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లతో కలిసి వినోద్ కుమార్ పరామర్శించారు. రాకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రపతిగా తనకున్న విశేష అధికారాల నేపథ్యంలో ఆ అభ్యర్థుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని వినోద్ కుమార్ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

పాలరైతుల పెండింగ్ ప్రోత్సాహకాలు ఇవ్వండి

- మంత్రికి తెలంగాణ పాడి రైతుసంఘం విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రెండేండ్లుగా పాలరైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయనీ, ఆ డబ్బుల్ని వెంటనే ఇప్పించాలని తెలంగాణ పాడి రైతు సంఘం రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ డిమాండ్ చేసింది. అలాగే 50 శాతం సబ్సిడీతో దాణా సరఫరా చేయాలనీ, పశువుల ఇన్సూరెన్స్ డబ్బులు వెంటనే విడుదల చేయాలనీ కోరింది. ఈ మేరకు శనివారం రాష్ట్ర పశు సంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌కు లేఖ రాసినట్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్ మంగ నర్సింహా తెలిపారు. ప్రయివేటు డైరీలు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లను పాడి రైతులకు చెల్లించకుండా, అన్యాయం చేస్తున్నాయని చెప్పారు. పాల సేకరణలోనూ అనేక మోసాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం విదేశీ పాలు, పాలపొడిని దిగుమతి చేసుకుంటూ, ఇక్కడి రైతులకు నష్టం కలిగిస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ దిగుమతులను నిషేధించాలనీ, లేకుంటే దిగుమతి సుంకాలను పెంచాలని డిమాండ్ చేశారు. నిర్దేశిత వెన్న శాతం ఉన్న పాలకు నిర్ణయించిన ధరతో పాటే ప్రోత్సాహకాలనూ అందించాలని కోరారు. వీటితో పాటు పలు డిమాండ్లతో కూడిన లేఖను మంత్రికి పంపామన్నారు.

టీఎస్‌ఎస్పీడీసీఎల్‌లో ఎస్‌ఎస్‌ఆర్ ధరల పెంపు

- హర్షం వ్యక్తంచేసిన కాంట్రాక్టర్లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఎస్పీడీసీఎల్ పరిధిలో స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ (ఎస్ఎస్ఆర్)ను పెంచుతున్నట్టు ఆ సంస్థ సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డి తెలిపారు. కాంట్రాక్టర్లు గడచిన ఐదేండ్లుగా ఒకే ధరకు పనులు చేస్తున్నారనీ, బహిరంగ మార్కెట్లో అన్ని వస్తువుల ధరలు పెరిగిన కారణంగా, పలు పనులకు రేట్లు గిట్టుబాటు కాక కాంట్రాక్టర్లు టెండర్లు కూడా వేయట్లేదని చెప్పారు. దీనివల్ల డిస్కం పరిధిలో అభివృద్ధి పనులు మందకొడిగా సాగుతున్నాయని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో ఇప్పుడున్న ధరలపై 30 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం మేర ఎస్ఎస్ఆర్ రేట్లు పెంచామన్నారు. దీనిపై కాంట్రాక్టర్ల అసోసియేషన్లతో పలు దఫాలు చర్చలు జరిపి రేట్లు ఖరారు చేసినట్టు తెలిపారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివకుమార్, యస్‌కే మాజిద్ ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి, ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ బదిలీలు రద్దు చేయాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అక్రమ ఆస్తుల పేరుతో ఉపాధ్యాయుల ఆత్మ గౌరవం దెబ్బ తీయటం సరికాదని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై అశోక్‌కుమార్, ముత్యాల రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేయటం మానుకోవాలని కోరారు.

రంగారెడ్డి జిల్లా పాలమాకుల మోడల్ స్కూల్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్‌గా పనిచేస్తున్న శారదను రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ (ఎస్సీఈఆర్టీ) లోకి సర్వీస్ రూల్స్‌కి విరుద్ధంగా పూర్తిస్థాయి బదిలీపై ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. టీటీయూ రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డిని నల్లగొండ నుంచి రంగారెడ్డికి బదిలీ చేశారని పేర్కొన్నారు.

బదిలీలు నిలిపివేయాలి : డీటీఎఫ్

నిబంధనలకు విరుద్ధంగా,దొడ్డిదారిన ఇతర జిల్లాలనుంచి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు చేస్తున్న అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రఘుశంకర్ రెడ్డి, టి.లింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవో ద్వారా నష్టపోయిన వేలాదిమంది ఉపాధ్యాయుల అప్పీళ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆర్టీసీ సిబ్బందిని పరామర్శించిన చైర్మెన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మెరుగైన వైద్యం కోసం నిమ్స్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆర్టీసీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులను టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. శనివారంనాడాయన నిమ్స్‌లో వివిధ విభాగాల్లో చికిత్స పొందుతున్న ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య స్థితిగతులపై డాక్టర్లతో మాట్లాడారు. మరింత మెరుగైన వైద్యం అందించేలా కృషి చేయాలని కోరారు. అలాగే తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో లభిస్తున్న సేవలు, రోజువారీ ఔట్‌పేషెంట్ల సంఖ్య, ఇస్తున్న మందులు తదితర వివరాలను తార్నాక ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీకి చెందిన 20 మంది పేషెంట్లకు నిమ్స్‌లో వైద్యసేవలు అందిస్తున్నట్టు తెలిపారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ సీఐ కుమార్తె అయిన పూర్ణిమ అనే పాపకు రెండ్రోజుల్లో జనరల్ సర్జరీ అవుతున్న సంగతి తెలుసుకొని, ఆ పాపను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా నిమ్స్ వైద్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఐబీపీఎస్ ద్వారా ఉద్యోగాల భర్తీ

- టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్(ఐబీపీఎస్) సెలక్షన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం సుమారు 8,106 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నదని టీఎస్‌బీసీ స్టడీ సర్కిల్ ఎండీ కె అలోక్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 459 ఆఫీసు అసిస్టెంట్లు, 159 ఆఫీసర్ స్కేల్ 1,2 ఖాళీలున్నాయని పేర్కొన్నారు.దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 27అని తెలిపారు. పరీక్షలు ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో ఉంటాయని పేర్కొన్నారు.

కేసీఆర్ ప్లేస్, డేట్ చెప్పండి..చర్చకు సిద్ధం

- ఎనిమిదేండ్ల నుంచి ఇచ్చిన నిధుల లెక్కలతో వస్తాం : తరుణ్‌చుగ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఎనిమిదేండ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చిందో లెక్కలతో సహా వస్తాం. కేసీఆర్‌కు దమ్ముంటే ప్లేస్, డేట్ చెప్పమనండి. మేము చర్చలకు సిద్ధం' అని బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ సవాల్ విసిరారు. పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం వ్యాట్ తగ్గించినా రాష్ట్రం ఎందుకు ఆ పని చేయట్లేదని ప్రశ్నించారు. కేసీఆర్, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలంతా అలిబాబా 40 దొంగల తీరుగా మారి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. 'సాలు దొర.. సెలవు దొర' వెబ్ సైట్ ను ప్రారంభిస్తామని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జులై రెండో తేదీన ప్రధాని మోడీ, క్యాబినెట్ మంత్రు లు, సీఎంలు, డిప్యూటీ సీఎంలు, అన్ని రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు వస్తారని తెలిపారు. మూడో తేదీన పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఉంటుం దన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశాలు, సభ కోసం ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపా రు. ప్రతి బూత్ స్థాయి లీడర్ రూ.1000 విరాళం అందిస్తున్నారని చెప్పారు.